విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ప్రజానాట్యమండలికి విరాళాలు ఇవ్వండి:సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కోవూరులో జరిగే సంక్రాంతి సంబరాలు జయప్రదం చేయండి......నెల్లూరు నగరంలోని చిన్న బజార్, పెద్ద బజార్ తదితర ప్రాంతాల్లో ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు.....ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుది విజయ్, తల్లు సీనయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు శతజయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి అందులో భాగంగా ప్రజా నాట్య మండలి జిల్లా సమితి ఆధ్వర్యంలో కోవూరులోని సాయిబాబా గుడి దగ్గర సంక్రాంతి సందర్భంగా వివిధ కళల ఆటల పోటీలు ఈనెల 10వ తేదీ నిర్వహిస్తున్నాము ఈ సంక్రాంతి సంబరాలు ఆటల పోటీలు కార్యక్రమాలను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని నగరంలోని చిన్న బజార్, పెద్ద బజార్ తదితర ప్రాంతాల్లో నిర్వహించారు సిపిఐ 100 సంవత్సరాలు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 18వ తేదీ నలగండ్ల జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై మధు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.లీల మోహన్,నంది పోగు రమణయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు షాజహాన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

అనాధ చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో : కల్లాకపటం తెలియని అనాధ చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం నగరంలోని ఆర్. కె. నగర్ లో గల జనహిత - వాత్సల్య అనాధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అనాధాశ్రమ పిల్లలతో కలసి కేక్ కట్ చేసి స్వయంగా వారికి తినిపించారు. తొలుత పిల్లలు శ్రావ్యంగా ఆలపించిన భగవద్గీత శ్లోకాలను, బాలికల కోలాట ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు చిన్నారుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని, చిన్నపిల్లలతో గడపడం తనకెంతో ఇష్టమైన వ్యాపకమని అన్నారు. ఎటువంటి ప్రభుత్వ తోడ్పాటును ఆశించకుండా కేవలం దాతల సహకారంతో మూడు దశాబ్దాలకు పైగా అనాధాశ్రమాన్ని నిర్వహించటమే కాకుండా విలువలతో కూడిన విద్యా బోధన అందించడం గొప్ప విషయమన్నారు. కష్టసాధ్యమైన ఇటువంటి అనాధాశ్రమ, వృద్ధాశ్రమ కేంద్రాలను నిర్వహిస్తున్న జనహిత - వాత్సల్య సంస్థ నిర్వాహకులకు తన అభినందనలు తెలియజేస్తూ, ఇటువంటి వ్యక్తులు, సంస్థలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిఘంటువులు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాక్షించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రిని త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత - వాత్సల్య అనాధాశ్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.సాంబశివరావు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జనవరి 1 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పూలతో రంగు రంగులు ముగ్గుల తో అలంకరించి, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. సురేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశలు, లక్ష్యాలు నింపాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్య సాధనతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నూతన సంవత్సర సంకల్పాలు తీసుకున్నారు. ప్రతిరోజూ క్రమబద్ధంగా చదువుతూ విద్యలో ఉత్తమ ప్రతిభ సాధించాలని, మొబైల్ వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయించాలని, అలాగే శుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో పాటు ఉపాధ్యాయులుబితల్లిదండ్రులను గౌరవిస్తూ క్రమశిక్షణతో ప్రవర్తించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు ఎమ్మార్వో ఆఫీస్ లో గురువారం న్యూ ఇయర్ వేడుకలను తాహసిల్దార్ ఈ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆ భగవంతుడు వెలుగులు నింపాలని కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా నాయకులు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తాహసిల్దార్ ప్రదీప్, ఆర్ఐ అరుణ్ తేజ, మండల సర్వేర్ అనురూప్ ,వి ఆర్ ఓ లు: నాగార్జున రెడ్డి బల్లి శ్రీనివాసులు, నాగేశ్వరరావు ,వెంకయ్య, బుజ్జయ్య, శ్రీనివాసులు, సురేంద్ర రెడ్డి, రాకేష్, శ్యామ్, గుణశేఖర్ ,నాగేంద్ర, సచివాలయ సర్వేర్ శివ, రాజేంద్ర ,సిబ్బంది తిరుపాలు, పద్మమ్మ తదితరులు ఉన్నారు.

ఊటుకూరులో ఘనంగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విడవలూరు కోవూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండలం కోటుకూరు గ్రామంలో బెజవాడ వంశీకృష? రెడ్డి స్వగృహంలో ఘనంగా జరిగాయి తొలుత వంశీ కృషా?రెడ్డి కళ్యాణ్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసే కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా వంశీకృష? రెడ్డి మాట్లాడుతూ నోరు కళ్యాణ్ రెడ్డి జనవరి 1వ తేదీ పుట్టినరోజు పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఎప్పుడు పేద ప్రజల కొరకు పాటుపడే వ్యక్తిని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన అన్నారు అలాగే నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతులు జిల్లా అభివృద్ధి కోసం ఎంతో పాటు పడుతున్నారని అన్నారు అలాగే కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఒక ఇంటి బిడ్డగా హాజరుగా ఉందని కొవ్వూరు నియోజకవర్గం లోని రైతుల కొరకు ఎన్నో పంటకాలలో లభించారని అలాగే ప్రజల కొరకు గ్రామాలు వీధిలైట్లు దారులు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇంత డబ్బులతో పనులు చేస్తున్నారని తెలిపారు వారికి ప్రజలు వారికి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు కోట్లూరు శేషమ్మ మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

2025లో సూపర్ సిక్స్ తో సుపరిపాలన అందించాం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర,-నెల్లూరు బ్యూరో : : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్ తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న తనకు, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని అన్నారు.గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా కూడా ఎంతో కీలకంగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ ఏడాది చివరి రోజు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, కానీ కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు,దీపం%--%2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పటివరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాటలకే పరిమితమైన గత ప్రభుత్వాలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీస్ శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1,000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3,000 కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలు తీసుకొచ్చామని, ప్రతి జిల్లాకు ఒక పోర్టు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిచేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామన్నారు. 492 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జిల్లాలో రేపటి నుంచి రెవెన్యూ సదస్సుల ప్రక్రియ ప్రారంభమవుతుందని, రెవెన్యూ సదస్సులను ప్రారంభించి ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించనున్నట్లు చెప్పారు.కృష?పట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర?యాన్ని కూటమి ప్రభుత్వం సరిచేసి, కృష?పట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టామని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా స్టేట్స్‌మన్‌గా గుర్తింపు పొందారని, ఆయనపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం ధీమా వ్యక్తం చేశారు.

కొత్త సంవత్సరంతో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల వేడుకలు

విశాలాంధ్ర, నెల్లూరు- బ్యూరో : కొత్త సంవత్సరంతో పార్టీ 100 సంవత్సరాల వేడుకల పూర్తి చేసుకుంటున్న వంటి ఈ చరణములు నెల్లూరు రూరల్ మండలంలోని ప్రతి గ్రామంలో సిపిఐ పతాకం రెపరెపలాడాలి తిరిగి నెల్లూరు రూరల్ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ అధికారం చేపట్టాలనే లక్ష్యంతో అందరం కలిసికట్టుగా పని చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయిపిలుపునిచ్చారు"సిపిఐ" శతజయంతి ఉత్సవాల సందర్భంగా మొగళ్ళ పాలెం గ్రామం లో "సిపిఐ" సీనియర్ నాయకులు, పముజుల దశరధరామయ్య ఎర్రజెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి. మాట్లాడుతూ సిపిఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామ గ్రామాలలో సిపిఐ జెండా ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా, 2026నూతన సంవత్సరం రోజున, మొగుళ్ళ పాలెం గ్రామంలో ఎర్రజెండా ఆవిష్కరణకు కృషిచేసిన మొగుళ్ళ పాలెం గ్రామ శాఖకు విప్లవాభివందనాలు తెలియజేశారు. అదేవిధంగా 2026 జనవరి 18 ఖమ్మం లో సిపిఐ శతజయంతి ఉత్సవాలలో జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు నెల్లూరు రూరల్ నుంచి అత్యధిక సంఖ్యలో జన సమీకరణకు శాఖ సభ్యులు అందరు కృషి చేయాలన్నారు. పముజుల దశరధ రామయ్య మాట్లాడుతూ, ఈ గ్రామంలో కీలుకుప్ప దశరధ రామయ్య, బిరుదోలు చిన్న పెంచలయ్య, కీలుకుప్ప వెంకయ్య, బిరుదోలు చిన్న పెంచలయ్య, ఏసుపోగు నాగయ్య తదితర కామ్రేడ్స్ ఇప్పుడు మనతో లేకపోయినా ప్రజల కోసం ఎర్ర జెండా పట్టుకొని వాళ్లు పోరాడిన పటిమ చాలా గొప్పది అన్నారు. ఆ రోజుల్లో మాతో కలిసి ఈ గ్రామంలో భూమిలేని పేదలకోసం ప్రభుత్వంతో పోరాడి ప్రతి ఒక్కరికి భూమిని పంచడమే కాకుండా వారికి పట్టాలు కూడా ఇప్పించడం జరిగింది. ప్రస్తుతం మొగుళ్ళ పాలెం గ్రామంలో నిర్మాణం మధ్యలో ఆగి ఉన్న స్టేడియం కోసం భూమి కావాలని అప్పటి ప్రభుత్వం ఆ భూమిని గవర్నమెంట్ తిరిగి స్వాధీనపరుచుకున్న ఆ రైతులకు నష్ట పరిహారం చెల్లించే దానికి సిపిఐ పార్టీ గా మేము చాలా కృషి చేశాం కానీ స్టేడియం నిర్మాణంలో ఆలస్యం జరగటం వల్ల గతంలో అధికారంలో ఉన్న పార్టీతో మాట్లాడి ఆ భూమికి అపుడు ఎవరైతే హక్కుదారులుగా ఉన్నారో వారు తిరిగి వ్యవసాయం చేసుకునే విధంగా ప్రభుత్వం వారితో మాట్లాడి ఒప్పించడం జరిగింది. ఇన్ని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సిపిఐ పార్టీ ని ఇప్పటికి కూడా గ్రామ ప్రజలుగుండెల్లో పెట్టుకొని ఉన్నారని రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు. సిపిఐ నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి,చిన్న అంకయ్య మాట్లాడుతూ ముందు ముందు గ్రామపంచాయతీ ఎన్నికలు ఉన్నాయి, గనుక ఇంటింటికి తిరిగి మన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాఖ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న పార్టీ దృష్టికి తీసుకురావాలని ఆ యొక్క సమస్యకి పరిష్కార మార్గంలో మనం ఎప్పుడు ముందుండి పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నెల్లూరు రూరల్ మండల సహాయ కార్యదర్శి ఆదినారాయణ. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పముజుల హరి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి, కీలుకుప్ప రాజగోపాల్, సౌత్ మోపూర్ గ్రామ ఉపసర్పంచి చల్ల నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, దండు శేషయ్య, వెంకటరమణయ్య, పెంచలయ్య, మస్తానయ్య, పోలయ్య,చిన్న పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాపు భవన్ అదనపు అంతస్తు భవనాలకు శంకుస్థాపన

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో : పేదలు, నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో కాపు భవన్‌ను వాడుకోవచ్చని అంతేకాకుండా ఎవరైనా వాడుకోవచ్చని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. బుధవారం స్థానిక 41 డివిజన్, ఇరుగాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన కాపు భవన్ అదనపు అంతస్తు భవనాలను సుమారు రెండు కోట్ల రూపాయల అంచనా తో ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మంత్రి పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ 2014 -19 కాలంలో అప్పుడు ఉన్న 13 జిల్లాలలో జిల్లాకు ఒక కాపు భవన్ ఉండాలని అప్పటి ముఖ్యమంత్రి సూచించడం జరిగింది అన్నారు. తదనుగుణంగా మూడు ఎకరాల 41 సెంట్లు భూమిని ఇరగలమ్మ దేవాలయం వద్ద 41 డివిజన్లో కేటాయించడం జరిగిందన్నారు. భవన నిర్మాణానికి తమ పిల్లలు కోటి రూపాయలు అప్పట్లో ఇవ్వడం జరిగింది అన్నారు. గత కొంతకాలంగా భవనం నిరాదరణకు గురై మంచినీటి వసతి లేక, స్లాబులు పెచ్చులు ఊడడం వంటివి జరిగాయి అన్నారు. కాపు భవన్ ను వేరొకరు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు భవనం ఏర్పాటుకు రెండు కోట్లతో అంచనాలు వేయడం జరిగిందని దానిలో కోటి రూపాయలు నారాయణ గ్రూప్ నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. మరో కోటి రూపాయలు ఫండ్స్ ద్వారా అందజేయడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు. జూన్ -12,2026 నాటికి పనులు పూర్తి చేసి కాపు భవన్ ని ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాపు భవన్ నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని దానికి కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

వి ఎస్ యు కావలి జోన్ క్రికెట్ ఫైనల్స్

విశాలాంధ్ర-కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ కావలి నందు వి ఎస్ యు కావలి జోన్ క్రికెట్ ఫైనల్స్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాసరావు జవహర్ భారతి ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు వన్ టౌన్ ఎస్ఐ జమాల్ వల్లి టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి ప్రసాద్ రెడ్డి సీనియర్ క్రీడాకారుడు లక్ష్మీనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ , క్రీడాకారుల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసి పరిచయం చేసుకోవడం జరిగినది. ప్రిన్సిపల్ టాస్ వేయగ జవహర్ భారతి కాలేజీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓర్లకి 125/7పరుగులు చేశారు అనంతరం బ్యాటింగ్ దిగిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజీ కావలి వారు 14 ఓవర్స్ లో 128ఒ7 పరుగులు చేసి 3 వికెట్ల తేడాతో విక్రమ సింహపురి కళాశాల కావలి జట్టు కావలి క్రికెట్ జోన్ ఛాంపియన్ గా నిలవడం జరిగినది . టోర్నమెంట్లు విజయం సాధించిన క్రీడాకారులు అందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగినది .

నేడు మండల కార్యాలయంలో

సాధారణ సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జనవరి 2 అనగా శుక్రవారం త 11 గంటలకు మండల ప్రజా పరిషత్ చెర్మన్ కుమ్మరి గుంట ప్రసన్న అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం జరుగును.కావున మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, మండలంలోని సర్పంచ్ లు, మండ ల స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని.అన్నిశాఖలలో జరిగిన అభివృద్ధి, జరుగబోయే అభివృద్ధి ప్రణాళిక పై అధికారుల వారి వారి శాఖల్లో చెందిన పనులపై సమావేశంలో తెలియజెయ వల యునని.మండల అభివృద్ధి అధికారిణి భవాని తెలియజెసారు.

నేడే రామతీర్థంకు వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర-విడవలూరు: నేడే రామతీర్థం కు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి రాములన్నట్లు గురువారం కుటుకూరులో బెజవాడ వంశీ కృషా?రెడ్డి తెలిపారు పంచాయతీలోని గరిజనుల కాలనీలో పిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన వాటర్ ప్లాంట్లను మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభిస్తారని అనంతరం రైతులకు పట్టాదారుకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తారని కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మహా రుద్ర యాగం

విశాలాంధ్ర:-మనుబోలు : మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి యొక్క దేవస్థానం వద్ద శివ ముక్కోటి ఆరుద్ర నక్షత్రం పౌర?మి సందర్భంగా శనివారం మూడవ తారీకు అత్యంత వైబోపేతంగా సాయంత్రం నాలుగు గంటల నుండి 216 హెూమ గుండాల తో మహా రుద్రయాగం నిర్వహించబోతున్నారు. ఇందులో భాగంగా స్వామి వారికి వంద లీటర్ల పాలతో మానస సరోవర త్రివేణి సంగమ గంగాజలాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, వివిధ రకాల హారతులు స్వామివారికి కైంకర్యాలు నిర్వహించబడును. కావున భక్తులందరూ కూడా ఈ పవిత్రమైన మహా యాగాన్ని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించ ప్రార్థన.

ఉత్తమ కార్యకర్తలుగా శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలో టిడిపి ఉత్తమ కార్యకర్తలుగా పొలం రాజు గుంటకు చెందిన శ్రీధర్ రెడ్డి, పంటపాలెం కు చెందిన పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం సర్టిఫికెట్లు తీసుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినందుకు గాను తమకు ఈ ఉత్తమ కార్యకర్తల సర్టిఫికెట్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీ ఆవిరాపేం నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని బలోపేతం చేసేందుకై బలోపేతం చేసేందుకు కృషి చేశామని తెలిపారు. ఈ సర్టిఫికెట్ పొందాక తమపై మరింత బాధ్యత పెరిగిందని ఇప్పటినుండి పార్టీలో మరింత చురుకుగా పని చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికొందరికి కూడా సర్టిఫికెట్ల ప్రధానం చేసినట్టు స్థానిక నాయకులు టీడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష?పట్నం సొసైటీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మదేవం సాగినీటి సంఘం అధ్యక్షులు ఆలూరు విష?వర్ధన్ రావు, బ్రహ్మదేవం నాయకులు కొత్తపల్లి, బద్రి పాల్గొన్నారు.

సర్వేపల్లిలో సోమిరెడ్డి పాలన భేష్

విశాలాంధ్ర-ముత్తుకూరు సర్వేపల్లి నియోజకవర్గం లో సంక్షేమ అభివ ృద్ధి కోసం పరిశ్రమలను, ప్రాజెక్టులను సమన్వయం చేసుకొని సర్వేపల్లి సమగ్ర అభివ ృద్ధికి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పనితీరు బాగుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. నెల్లూరులోని సోమిరెడ్డి నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆయనకు ఏఎంసి డైరెక్టర్ గంగ భవాని తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి లో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గ అభివ ృద్ధి ప్రదాత, పేద ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ ఆంగ్ల సంవత్సరం 2026 లో గత సంవత్సరము కంటే మెరుగుగా నిధులను తీసుకువచ్చి సర్వేపల్లి నియోజకవర్గం ఇంకా అభివ ృద్ధి చేయాలని పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని ఆయన కోరారు. కష్టపడి పనిచేసే కూటమి నాయకులకి సహాయ సహకారాలను అందిస్తూ కొత్త తరం యువతని రాజకీయాల వైపు నడిపించే విధంగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హ ృదయపూర్వక ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం తోటపల్లి గూడూరు మండల నాయకులు నాసిన గణేష్ గౌడ్ పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, వెంకటాచల మండల కార్యదర్శి సందూరీ శ్రీహరి మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్, వెంకటాచల మండల నాయకులు పొట్లూరు సుబ్రహ్మణ్యం చిన్న, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కావలి కావలి స్వచ్ఛంద సంస్థలగౌరవ అధ్యక్షులు ఎస్ కె. ఖాదర్ బాష ఆధ్వర్యంలో....స్వచ్ఛంద, సంస్థలనిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు అందరు కలిసి ప్రజావైద్యులు మాజీ మునిసిపల్ చైర్మన్, స్వచ్ఛంద సంస్థల ప్రేమాభిమానులు, డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు ని నూతన సంవత్సరము సందర్భముగ ఆత్మీయ, అనురాగములతో కలుసుకొని,ముందుగా, హర్ష ధ్వనుల మధ్య భారీ కేక్ కట్ చేసి,దుస్సాలువాలు, పూల బొకేలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు,శుభాభినందనలు తెలియచేయడమైనది.ఈ సందర్భముగ,వక్తలు ప్రసంగిస్తుడాక్టర్ ప్రభాకర్ నాయుడు ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో హైదరాబాద్ లో వైద్యం పొంది విశ్రాంతితీసుకొని కావలి కీ వచ్చి మరల వైద్యం కొనసాగిస్తున్నారని, పేదల వైద్యులుగపేరు పొంది,పేద బడుగు, బలహీన వర్గాలప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, మాజీ మునిసిపల్ చైర్మన్ గ ఉన్నప్పుడు కావలికీ ఎన్నో సేవలు అందించారని, డాక్టర్ ఇప్పటివరకు దాదాపు ఒక లక్ష పైగవివిధ రకముల ఆపరేషన్లు, 134ఉచిత మెగా మెడికల్ క్యాంపులు వివిధ విభాగాలలో ఉన్నవైద్యనిపుణులద్వారా పేద ప్రజలకు అన్ని సౌకర్యములతో నిర్వహించి,అందరి, ప్రేమాభిమానములు, మన్ననలుపొందారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలద్వార తగిన గుర్తింపు,లభించాలని మా స్వచ్ఛంద సంస్థలు విన్నవిస్తున్నామని వారు ఆయురారోగ్యాలతో, మరెన్నో వైద్య సేవలు అందిస్తు, ఇలాగే అందరి ప్రేమాభి మానములు పొందాలని కోరుకుంటున్నాము,పై కార్యక్రమంలో...మీకోసం సేవా సంస్థ రాయ పాటి దిలీప్ కుమార్,రత్నమ్మ ఫౌండేషన్ ఎంవీ ప్రసాద్ రావు,వాయిస్ అఫ్ ముస్లిం మైనారిటీ మొఘల్ సలీం బేగ్, ,హ్యాపీసేవా సంస్థ సయ్యద్ ఘని బాష,టైమ్ టు హెల్ప్ ట్రస్ట్ నందిపాటి రమేష్, ఐసాయిప్రసాద్ జిల్లా ఎస్ సి, ఎస్ టి, విజలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు లోకసత్త మాలకొండరెడ్డి,జిల్లా పౌరకమిటీ అధ్యక్షులు, టి సి మాల్యాద్రి నాయుడు, ఎం.అజిత్ బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఘంటసాల రామచంద్రయ్య,సామాజిక సేవకులు ప్రభాకర్ విశ్రాంత లైబ్రరీన్, దేవరకొండ విజయ్, ఎం నాగరాజు, ఎండీ అజామ్ తదితరులుపాల్గొన్నారు

ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ మండల కన్వీనర్

విశాలాంధ్ర-కలువాయి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష? వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలువాయి మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామి రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొని ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

విశాలాంధ్ర-కావలి సీనియర్ తెలుగుదేశం నాయకులు వార్డ్ ఇంచార్జ్ ఎస్ ఎం కె నాయుడు కి హాస్పిటల్ అభివ ృద్ధి కమిటీ నాయకులు ఏటూరి శివ, మెట్టుకూరి అమరజీవి రెడ్డి లు శాలువా కప్పినూతన సంవత్సర శుభాకాంక్షలు తీయజేసారు. అనంతరం కేకు కట్ చేసి వార్డ్ ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ నూతన సంవత్సరం లో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలి అని అభిలాషించారు. కావలి ఏరియా హాస్పిటల్ అభివ ృద్ధి కమిటీ సభ్యులు ఏటూరి శివ, అల్లి ప్రసాద్, కోటేశ్వరరావు, సంతోష్, అడ్వకేట్ కరవది భాస్కర్, తదితరులు ఉన్నారు.

సోమిరెడ్డికి కలిసిన పైనాపురం నాయకులు

విశాలాంధ్ర-ముత్తుకూరు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని నూతన సంవత్సరం సందర్భంగా నెల్లూరులోని తమ నివాసంలో పైనాపురం టిడిపి నాయకులు కలిసి గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గం అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రాజెక్టులతో సమన్వయం చేసి నియోజకవర్గం మరింత అభివ ృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పట్టపు శోభన్, మాజీ సర్పంచ్ పట్టపురమేష్, దాసరి రమేష్, వాయింకల సీనయ్య, నేలటూరు పాలెం నాయకులు జనార్ధన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గూడూరు: నూతన సంవత్సరంలో గూడూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నాపై ఎంతో ప్రేమతో శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కొత్త సంవత్సరంలో రాష్ట్రం నియోజకవర్గం ఇంకా అభివృద్ధి సాధించాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు .గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి .టిడిపి నాయకులు కార్యకర్తలు పలువురు వ్యాపారస్తులు పలు శాఖల అధికారులు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేసి ఎమ్మెల్యే అందరికీ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని అలాగే రాష్ట్రం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని అన్నారు. నూతన సంవత్సరంలో గూడూరు ప్రజల ఆకాంక్ష నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రభుత్వం మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలుపుతూ నోటిఫికేషన్ విడుదల చేసిందని దీనిపై ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వాకాడు చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలిపారని దీనిపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని గతంలో గూడూరును తిరుపతి జిల్లాలో కలిపినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు వ్యాపారస్తులు ప్రజలు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో లడ్డూల విక్రయం

- గత ఏడాదితో పోల్చితే 10 శాతం అధికం
- డిసెంబర్ 27న అత్యధికంగా 5.13 లక్షల లడ్డూల విక్రయం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: 2025 సంవత్సరంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రికార్డుస్థాయిలో విక్రయించబడ్డాయి. 2024వ సంవత్సరంతో పోల్చితే 10 శాతం అధికంగా లడ్డూలను భక్తులకు విక్రయించడం జరిగింది. గత ఏడాది 12.15 కోట్ల లడ్డూలను విక్రయించగా ఈ ఏడాది 13.52 కోట్ల లడ్డూలను టీటీడీ భక్తులకు విక్రయించింది. అంటే గత ఏడాదితో పోల్చితే 1.37 కోట్ల లడ్డూలను ఈ ఏడాది అదనంగా భక్తులకు విక్రయించడం జరిగింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా 2025 డిసెంబర్ 27వ తేదిన అత్యధికంగా 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారు. గత పదేళ్లలో ఇదే అత్యధిక విక్రయం. టీటీడీ గత సంవత్సరంగా ప్రతిరోజూ 4 లక్షల వరకూ లడ్డూలను తయారు చేస్తోంది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుండి 10 లక్షల లడ్డూల వరకు (బఫర్) భక్తలకు అందుబాటులో ఉంచుతోంది. 700 మంది శ్రీవైష్ణవ బ్రహ్మణులు శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో 24 గంటలు శ్రమిస్తూ నియమ, నిష్టలతో స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తారు. ఇటీవల కాలంలో లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

దేవాలయాల్లో హుండీలే టార్గెట్

వరుస చోరీలతో హడలెత్తిస్తున్న వైనం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని దేవాలయాల్లో హుండీలను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు వరుసగా చోరీలకు పాల్పడుతుండటంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు.ఒకటి మరువకముందే మరో ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.మండలంలోని పేరంపల్లి గ్రామ పరిధి పెడకంటి కొత్తపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని బద్దలు కొట్టి అందులో ఉన్న నగదు మొత్తాన్ని అపహరించి పరారయ్యారు.అనంతరం బద్దలైన హుండీని ఆలయానికి సమీపంలో ఉన్న పంట పొలంలో పడేసి వెళ్లినట్లు గ్రామస్తులు గుర్తించారు. భక్తులు కానుకల రూపంలో వేసిన నగదు మొత్తం రూ.10 వేలకుపైగా ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి నూలివీడు పంచాయతీ పరిధిలోని బొడిసానివారిపల్లెలో ఉన్న రామాలయంలోనూ ఇదే తరహా చోరీ జరిగింది.రామాలయంలోని హుండీని బద్దలు కొట్టి నగదును దోచుకెళ్లిన ఘటన మరువకముందే, మరుసటి రోజే మరో ఆలయంలో చోరీ జరగడం గ్రామ ప్రజల్లో భయాందోళనలను పెంచుతోంది. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో హుండీలు భక్తుల కానుకలతో నిండిపోయి ఉంటాయన్న అంచనాలతోనే ఈ చోరీలు జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.దేవాలయాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

అతికారి కృష్ణకు ఘన సత్కారం

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధి తన నివాసంలో గురువారం రాత్రి రాజంపేట పార్లమెంట్ సమన్వయ అతి కారికృష్ణకు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి క ష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న కూటమి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తున్నారని ఆయన రాజకీయ ప్రయాణం వెంటే మేమంతా కొనసాగుతామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సిద్ధవటం సర్పంచ్ నిధి బి ఓబులయ్య, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ భాష, టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సుధా మురళి, పిచ్చయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, పసుపులేటి గంగయ్య, విజయ్, షేక్ మహబూబ్ బాషా పసుపులేటి కళ్యాణ్ తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సత్కరించారు.

పేద విద్యార్థులకు
దుప్పట్లు పంపిణీ చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర-కావలి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కావలి పట్టణం బ్యాంక్ ఆఫ్ ఇండియా జనతాపేట బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ యస్. ప్రియాంక, అసిస్టెంట్ మేనేజర్లు ఎ.వేమరాజు, ఎమ్.అశోక్ రెడ్డి మరియు బ్యాక్ స్టాఫ్ అందరూ కలిసి కావలి పట్టణం తుఫాన్ నగర్ లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు సీనియర్ మేనేజర్ ప్రియాంకను ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా జనతాపేట బ్రాంచ్ సీనియర్ మేనేజర్ యస్. ప్రియాంక, అసిస్టెంట్ మేనేజర్ గా ఎ. వేమరాజు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పేద విద్యార్థులైన మీకు దుప్పట్లు పంపిణీ చేయాలనే ఆలోచనలో ఇస్తున్నామని తెలిపారు. తాము కూడా పేదరికంలో నుంచే చదువుకోని బ్యాంక్ ఆఫీసర్లుగా ఎదిగామని తెలిపారు. పిల్లలు కూడా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. తీసుకొనే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి చేరుకోవాలంటే చదువే ప్రధాన ఆయుధం అని తెలిపారు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పై కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులతో పాటు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

గూడూరు రెవెన్యూ డివిజన్ మూడు మండలకే
పరిమితం కావడం బాధాకరం

విశాలాంధ్ర-గూడూరు:.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే గూడూరులో జిల్లా కేంద్రం చేస్తామని ఎంతోకాలంగా ఉన్న రెవెన్యూ డివిజన్ కేంద్రం నేడు మూడు మండలాలకే పరిమితమవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ గూడూరు ఇన్చార్జ్ డాక్టర్ రామకృష్ణారావు వెల్లడించారు. గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారావు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే గూడూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయిందని 19 మండలాలతో కొనసాగిందని గుర్తు చేశారు .కూటమి ప్రభుత్వం ఇటీవల గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాలను తిరుపతిలో మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కలిపిందని గూడూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంలో ఇప్పుడు మూడు మండలాలు మాత్రమే ఉన్నాయని అన్నారు. పెద్ద రెవిన్యూ డివిజన్ ను మూడు మండలాలకు పరిమితం చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గూడూరు జిల్లా కేంద్రం చేయడానికి అన్ని వనరులు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గూడూరు ను జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పంట శ్రీనివాసులు రెడ్డి, పూల చంద్రశేఖర్, వేమయ్య, పాల్గొన్నారు

శుభాకాంక్షలతో కొత్త ఏడాది

విశాలాంధ్ర-ముత్తుకూరు నూతన సంవత్సరం 2026 కు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఏడాది ప్రారంభమైంది. అర్ధరాత్రి 12 గంటల నుండి వాట్సాప్ లలో, ట్విట్టర్లలో, మెసేజ్ ల ద్వారా, మెయిల్ ద్వారా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే రాజకీయ పార్టీ కార్యకర్తలు తమ తమ నాయకులను కలిసేందుకు వారి వద్దకు వెళ్లి పూలమాలలతో పండ్లతో శాలువాలతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే తమ తమ నాయకులు ఇళ్ల వద్ద బాణాసంచా పేల్చి మరి కొందరు శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు స్థానిక టిడిపి నాయకులు ,కార్యకర్తలు శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీ, జడ్పిటిసి సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైసిపి మండల కన్వీనర్ మెట్ట విష?వర్ధన్ రెడ్డిని కూడా నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి పార్లమెంటు టిడిపి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ కొత్తపల్లి రమేష్ కుమార్ అనారోగ్యంతో అనారోగ్యంతో నెల్లూరులో నివాసంలో ఉండగా బ్రహ్మ దేవం పంచాయతీకి చెందిన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవం కు చెందిన బొబ్బేపల్లి అంకయ్య, దాసరి సీనయ్య, కలికి మధుసూదన్ రెడ్డి, దయాకర్ రెడ్డి ,ప్రసాద్,మారుబోయిన జరామయ్య. మంగపతి శంకరయ్య. కాల ఏడుకొండలు. రత్నయ్యలు కలిసి ఆయన త్వరగా కోలుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

సాయి బాబాకు ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-గూడూరు గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్నశ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరం సందర్భంగా పలు రకాల పుష్పాలతో బాబా వారికి ప్రత్యేక అలంకరణ విశేష పూజలు ఘనంగా నిర్వహించారు .నూతన సంవత్సరం సందర్భంగా గూడూరు పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బాబా వారికి ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేశారు. బాబా దర్శనం కొరకు భక్తులు బారులు తీరారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు.

అన్నదానం

విశాలాంధ్ర-నెల్లూరు : నెల్లూరు నగరంలోని స్థానిక పొదలకూరు రోడ్లో సిహెచ్ ఎస్ కే చారిటబుల్ ట్రస్ట్ ఏడవ వార్షికోత్సవం, నూతన సంవత్సరం సందర్భంగా గురువారంపేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, నెల్లూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నక్కల నాగరాజు, స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా సిహెచ్ ఎస్ కే చారిటబుల్ ట్రస్ట్ తరఫున చేస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా అడుగులు వేయాలని తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ నిర్వాహకులు చెలమకూరి నరసింహులు కుమారి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఎస్ కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ నరసింహులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మూడు కిలోమీటర్ల పరిధిలో పేదలకు ఉచితంగా హైరర్స్ ను అందించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మా పేదలతో పాటు మధ్యతరగతి ప్రజలకు కూడా తమ సేవలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఎస్ కే చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ ట్రెజరర్ టీ. పవన్ కిషోర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-కావలి నూతన సంవత్సరం 2026సందర్భముగా మీకోసం సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో.... అధ్యక్షులు ఎండీ అజామ్ సహకారంతో... కావలి లోని శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీ లోని గిరిజనులకు దుప్పట్లు పంపిణీచేయడంజరిగింది. గౌరవ అధ్యక్షులు . బాష ప్రసగిస్తు, ఈ చలి కాలంలో పేద గిరిజనులకు, దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషకర విషయం అని మీకోసం సేవా సంస్థ,పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేస్తున్నారని, అలాగే బ్లెస్డ్ హోమ్ ఏర్పాటు చేసి, పేద పిల్లలను చేరదీసి వారిజీవితాల్లో వెలుగులు నింపుతున్నారని, అభినందనీయమని తెలిపారు, పై కార్యక్రమం లో.. రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవీ ప్రసాద్ రావు, టైం టు హెల్ప్ ట్రస్ట్, నందపాటి రమేష్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాష, ఘంటసాల రామచంద్రయ్య,, విశ్రాంత లైబ్రరీన్ ప్రభాకర్, ఎం.నాగరాజు, నిఖిత్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు

నూతన ఉత్సాహంతో ముందుకు సాగుదాం

రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పాత్రికేయులు నూతన సంవత్సరం ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని రాజంపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఇండ్లూరి వెంకట రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. గురువారం రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా న్యూ ఇయర్ కేక్ కట్ చేసి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రధానమైన ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వెయ్యాలన్నారు. ప్రధానంగా కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకొని వృత్తిలో మెలుకువలు పాటించాలన్నారు. పాత్రికేయులపై జరిగే భౌతిక దాడులను అరికట్టాలంటే కమిటీ సభ్యులు అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివ నాయుడు, ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వహాక కార్యదర్శులు కళ్యాణ్, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరి, సీనియర్ పాత్రికేయులు, శ్రీనివాసులు ఆచారి, రాయలు, కమిటీ సభ్యులు వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, నరసింహ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామ సభలు విజయవంతం చేయాలి: తహాశీల్దారు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే రెవెన్యూ గ్రామ సర్వేలు విజయవంతం చేయాలని బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని జంగంరాజు పల్లె ఆ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ గ్రామమునకు సంబంధించి రీ-సర్వే అవగాహన ర్యాలీ తాహాశీల్దార్ కార్తీక్ గ్రామ సభను పైన జంగంరాజు పల్లి గ్రామ సచివాలయము నందు రీ సర్వే గ్రామసభలపై రాష్ట్ర ప్రభుత్వం జనవరి రెండో తేదీ నుండి గ్రామ సభలు ఉంటాయన్నారు. రీ-సర్వే పై గ్రామ సభను నిర్వహించి, సదరు గ్రామసభలో రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యము మరియు ప్రాముఖ్యతను రైతులందరికీ తెలియజేసియున్నారు. సదరు రెవెన్యూ గ్రామ రీ-సర్వే 02.01. నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేసి, ముందుగా రైతులకు తెలియజేసిన జరుగుతుందని భూ-ఆధారాలతో భూముల వద్ద హాజరై, తమ యొక్క హద్దులకు సర్వే బృందమునకు చూపించి, తమ యొక్క వివరములను నమోదు చేసుకొనవలసినదిగా తెలియజేసియున్నారు. ఈ గ్రామ సభలో రీ-సర్వే డిప్యూటి తహాశీల్దారు జాన్సన్ , రీ సర్వే డిప్యూటీ తాహాశీల్దార్ సాంబశివారెడ్డి మండల సర్వేయర్ జోషిరాజ్, రెవెన్యూ ఇన్స్పెక్టరు, కృష్ణ వీఆర్వోలు గ్రామ సర్వేయరు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం కేలండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప రూరల్: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కాలమానిని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంఘం వారు రైతాంగ సమస్యల పట్ల నిరంతరం దృష్టి పెడుతూ సమస్యల పరిష్కారం కొరకు అధికారుల వద్దకు సమస్యలు తీసుకొని వచ్చి పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని అధికారులు ఎక్కడైనా రైతులకు ఇబ్బంది కలిగిస్తే మా దృష్టికి తీసుకు రావలసిందిగా ఆయన ఈ తెలియజేశారు. మరొకరు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కట్టాయా నాగయ్య, ఈ బాలచంద్రయ్య, టీ రామ్మోహన్ రెడ్డి, చిలుంగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు రామాంజనేయరెడ్డి, సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి కార్యాలయంలో న్యూ ఇయర్ సంబరాలు

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని ఎన్డీఏ కూటమి కార్యాలయంలో గురువారం ఆ పార్టీ ల శ్రేణులు న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నాయి. మండల కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డిని పూలమాలలతో కూటమి శ్రేణులు ముంచెత్తాయి. తప్పెట్లను సత్కరించేందుకు పోటీలు పడ్డ శ్రేణులు మధు తో కరచాలనం చేసేందుకు ఉత్సాహం చూపారు. తొలుత భారీ కేక్ కట్ చేసిన మధు పలువురికి మిఠాయిలు తినిపించి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాణాసంచా కాల్చి కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రైతుల లోగిల్లో పాడిపంటలతో తులతూగాలని, ప్రతి ఒక్కరికి భగవంతుడు సంపూర్ణ ఆయుష్షు, ఆరోగ్యాలు ప్రసాదించాలని పరమాత్మను ప్రార్థించినట్లు మధు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుండటం హర్షనీయమన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం : బ్రహ్మకు పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో భక్తులు ఉదయం నుండి తెల్లవారుజాము నుండి భారీగా క్యూలైన్స్ దర్శనం కోసం బారులు తీశారు నూతన ఆంగ్ల సంవత్సరం శుభ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి రాష్ట్రాల నుండి భూత భవిష్యత్ వర్తకాలాన్ని జరిగింది జరగబోయేది భక్తులకు చాటిన కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని, మాత శ్రీ గోవింద మాంబా సమేత దర్శించుకున్నారు. భక్తులతో ఆలయమంతా కిక్కిరిసినది భక్తుల కొరకు ప్రత్యేకంగా దర్శనానికి ఆలయం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేకంగా దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులతో భక్తులకుతీర్థప్రసాదాలను ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని వారి కుటుంబానికి ఎల్లవేళలా బ్రహ్మంగారి ఆశీస్సులు కలిగి ఉండాలని అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం జగన్మాత ఈశ్వరి దేవిని ఆలయాన్ని కూడా దర్శించుకొని గ్రామదేవత కనుమ పోలేరమ్మ ఆలయాన్ని బ్రహ్మంగారి నివాస గృహం దర్శించుకొని బ్రహ్మ సాగర్ తిలకించారు స్థానిక ఐదు రోడ్ల కూడలి నందు ట్రాఫిక్ సమస్యఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఇన్స్పెక్టర శివప్రసాద్ వారి సిబ్బందితో ప్రత్యేకంగా బందోబస్తుని కల్పించారు.

నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను బ్రహ్మంగారిమఠం తాహాశీల్దార్ కార్తీక్ జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో జరిగిన నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పూలమాలతో శాలవలతో సత్కరించి బొకేను అందజేశారు. ఈనెల 2వ తేదీ నుండి 9 వరకు జరగబోయే రెవెన్యూ గ్రామసభలు విజయవంతం చేయాలని ప్రతి గ్రామంలో ప్రతి గ్రామ పంచాయతీ భూ సమస్యలు లేకుండా పరిశీలించే విధంగా చూడాలని తెలిపారు. అదేవిధంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి, చంద్రమోహన్ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి నేటి నుండి జరగబోయే రెవెన్యూ గ్రామసభ విజయవంతంగా చేయాలని అధికారులు కలిసి రైతులకు ప్రజలకు సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు అధికారులు

విశాలాంధ్ర-కడప : 2026 నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం కడప జిల్లా ఇంఛార్జి జేసీ మరియు డిఆర్వో విశ్వేశ్వర నాయుడుని కలిసి.. పుష్ప గుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటి కలెక్టర్ రిమ్స్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ రంగస్వామి,పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా పోరాటాలు

గాలి చంద్ర, సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం సాధనే లక్ష్యంగా 2026 సంవత్సరంలో ఆర్థిక రాజకీయ సామాజిక పోరాటాలకు సిద్ధం కావాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రజలు ప్రజా సమస్యలు పూర్తిగా పక్కకు నెట్టి సంస్కరణల పేరుతో కోతలు వాతలు ప్రజలకు, ఆదాయం అధికార పార్టీ నేతలకు అన్న రీతిలో పాలిస్తున్నాయన్నారు. సంపద సృష్టి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు పరం చేసి కార్పొరేట్ కంపెనీల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాయన్నారు. ఉన్నవాడికి లేనివాడికి అంతరాన్ని సృష్టిస్తూ సంపద కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి వీరికేంద్రీకరణ, సామాజిక సమానత్వానికి సమాధి చేస్తున్నారన్నారు. విద్యార్థి యువజన శ్రామిక మహిళ దళిత గిరిజన మైనారిటీల హక్కుల కోసం పారిశ్రామిక అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధి సంక్షేమం కోసం సమరశీల పోరాటాల లక్ష్యంగా 2026 సంవత్సరం పొడవునా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగ సుబ్బారెడ్డి, ఎన్.వెంకట శివ, ఎంవి సుబ్బారెడ్డి, జి.వేణుగోపాల్, ఎన్.విజయలక్ష్మి, కేసీబాదుల్లా, జి.మద్దిలేటి, కే.మునయ్య, భాగ్యలక్ష్మి, నాగార్జున రెడ్డి, నాగరాజు, నరసింహులు తదితరులున్నారు.

దేవాలయాల్లో హుండీలే టార్గెట్

వరుస చోరీలతో హడలెత్తిస్తున్న వైనం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని దేవాలయాల్లో హుండీలను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు వరుసగా చోరీలకు పాల్పడు తుండటంతో గ్రామస్తులు బెంబేలెత్తిపోతున్నారు.ఒకటి మరువకముందే మరో ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.మండలంలోని పేరంపల్లి గ్రామ పరిధి పెడకంటి కొత్తపల్లిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని బద్దలు కొట్టి అందులో ఉన్న నగదు మొత్తాన్ని అపహరించి పరారయ్యారు.అనంతరం బద్దలైన హుండీని ఆలయానికి సమీపంలో ఉన్న పంట పొలంలో పడేసి వెళ్లినట్లు గ్రామస్తులు గుర్తించారు. భక్తులు కానుకల రూపంలో వేసిన నగదు మొత్తం రూ.10 వేలకుపైగా ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఇదిలా ఉండగా, మంగళవారం రాత్రి నూలివీడు పంచాయతీ పరిధిలోని బొడిసానివారిపల్లెలో ఉన్న రామాలయంలోనూ ఇదే తరహా చోరీ జరిగింది.రామాలయంలోని హుండీని బద్దలు కొట్టి నగదును దోచుకెళ్లిన ఘటన మరువకముందే, మరుసటి రోజే మరో ఆలయంలో చోరీ జరగడం గ్రామ ప్రజల్లో భయాందోళనలను పెంచుతోంది. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా దేవాలయాల్లో హుండీలు భక్తుల కానుకలతో నిండిపోయి ఉంటాయన్న అంచనాలతోనే ఈ చోరీలు జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.వరుసగా జరుగుతున్న ఈ ఘటనలతో పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.దేవాలయాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, నిందితులను త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్

విశాలాంధ్ర - పీలేరు : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి పీలేరు ఆర్.డి.ఓ శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీలేరు మండలం పీలేరు పట్టణంలో రెవెన్యూ డివిజన్ నూతన కార్యాలయాన్ని ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. ఆర్.డి.ఓగా శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరించారు. నూతన సంవత్సరం ను పురస్కరించుకుని ఆర్.డి.ఓ శ్రీనివాస్ పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని నగిరిపల్లి గ్రామంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్.డి.ఓ వెంట తహసీల్దార్ శివ కుమార్ ఉన్నారు.

అతికారి కృష్ణకు ఘన సత్కారం

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ఆకుల వీధి తన నివాసంలో గురువారం రాత్రి రాజంపేట పార్లమెంట్ సమన్వయ అతి కారికృష్ణకు ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న కూటమి నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం సంతోషకరమని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు తెలిపారు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం చేస్తున్నారని ఆయన రాజకీయ ప్రయాణం వెంటే మేమంతా కొనసాగుతామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ ఆధ్వర్యంలో కూటమి విజయానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ టిడిపి మండల అధ్యక్షులు రాజశేఖర్, ఒంటిమిట్ట సింగిల్ విండో అధ్యక్షులు జయకృష్ణ పార్లమెంటు ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, సిద్దవటం సర్పంచ్ నిధి బి ఓబులయ్య, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఖాదర్ భాష, టిడిపి పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సుధా మురళి, పిచ్చయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, పసుపులేటి గంగయ్య, విజయ్, షేక్ మహబూబ్ బాషా పసుపులేటి కళ్యాణ్ తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సత్కరించారు.

అపూస్ దైనందిని, డైరీ ఆవిష్కరణ

హాజరైన విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు:ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపూస్) ఆధ్వర్యంలో రూపొందించిన దైనందిని,డైరీని గాలివీడు మండల విద్యాశాఖాధికారులు పిల్లి నాగరాజు,శ్రీనివాసులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తి అభివృద్ధితో పాటు దైనందిన విధుల నిర్వహణకు ఇలాంటి దైనందినులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.అపూస్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల రోజువారీ కార్యకలాపాల నిర్వహణను సులభతరం చేసే విధంగా ఈ డైరీ రూపొందించబడిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులకు ఉపయోగపడే కార్యక్రమాలను అపూస్ ఆధ్వర్యంలో కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అపూస్ గాలివీడు మండల అధ్యక్షుడు ఎం. రెడ్డయ్య రాజు,మండల ప్రధాన కార్యదర్శి బుక్కపట్నం రవీంద్రబాబు,అపూస్ జిల్లా కార్యదర్శి డి. రామేశ్వర, మండల గౌరవాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి,మండల కోశాధికారి కె. రెడ్డయ్య, మండల మహిళా కార్యదర్శి కె. నాగలక్ష్మి, ఉపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, నరేంద్ర నాయక్, గుజ్జల శ్రీనివాసులు, కవిత,ఎంఆర్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తికి

శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యూత్

విశాలాంధ్ర - పీలేరు: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి కి స్థానిక మార్కెట్ కార్యాలయంలో పీలేరు పట్టణం బండ్ల వంక యూత్, ఏఎంసీ డైరెక్టర్లు దుశ్యాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏఎంసి డైరెక్టర్ కలప రవి,టిడిపి కార్యకర్తలు యువ నాయకులు, ఖాదర్, ఆర్ఎస్ మహేష్ (చిన్న), సురేష్ నాయక్, బాబ్జాన్, మల్లి, సందీప్, జనసేన నరేష్, నరేష్, హరి, బాబి, నాగేంద్ర, సాయి నాయక్,రెడ్డి హరీష్, అబ్బాస్, అంజి, షఫీ, వెంకీ,తదితర బండ్ల వంక నాయకులు పాల్గొనడం జరిగింది.

సంజీవ్ గాంధీనాయుడును పరామర్శించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం పుల్లంపేట మండలం లోని బావికాడపల్లి గ్రామపంచాయితీలో పచ్చవారిపల్లికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ గాంధీనాయుడుకి ఆరోగ్యం బాగా లేక తిరుపతి కార్పోరేట్ ఆసుపత్రిలో కిడ్నీ ఆపరేషన్ చేయించుకుని వచ్చి నివాసం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పుల్లంపేట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, చవన అంజినాయుడు, కుర్రపాటి నారాయణనాయుడు, రాజా,లక్ష్మినారాయణ, అంజిరెడ్డి,ఒలేటి వెంకటేష్, అక్కయ్య,శివానందరెడ్డి, రామచంద్రా రెడ్డి తదితరులు గురువారం సంజీవ్ గాంధీనాయుడు ను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీకు మేము అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.త్వరగా కోలుకుని తెలుగుదేశం పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరారు.

ఘనంగా శివరామకృష్ణ ప్రసాద్ పదవీ విరమణ వేడుక

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారి మఠం మండల స్థానిక (తెలుగు గంగ కాలనీ) బస్వాపురం గ్రామస్తుడు నెరియనూరి శివరామకృష్ణ ప్రసాద్ (గోమూత్ర స్వామి) డిసెంబర్ 31న పదవీ విరమణ చేపట్టారు. ఈయన మొట్టమొదటగా బ్రహ్మంగారి మఠం తెలుగు గంగ డిపార్ట్మెంట్ నందు 1995 ఆగస్టు 18 వ తారీకు ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ ఆఫీస్ సబార్డినేట్/రికార్డు అసిస్టెంట్ జాయిన్ అయ్యారు. ఆ తర్వాత పోరుమామిళ్ల బద్వేల్, కడప డివిజన్లలో విధులు నిర్వహించి చివరగా పోరుమామిళ్ల ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్ట్ సబ్ డివిజన్ నందు 31. 12. 2025న పదవి విరమణ పొందారు. కుటుంబ సభ్యులు తోటి ఉద్యోగులు స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

చమ్మర్తిని ఘనంగా సత్కరించిన కుప్పాల

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును గురువారం రాజంపేట టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని పాలకొండ రాయుని పల్లె తన నివాసంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో కూటమి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన సంవత్సర వేడుకల్లో ఆయనకు ఘనంగా సత్కరించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమినేతల పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు

తుంగా శుభాకాంక్షలు

డైరీలు, క్యాలెండర్లు అందించిన వెంకట్రామ్

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకట్రామిరెడ్డి గురువారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగ మురళి లను కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా తుంగా వారికి 2026 డైరీ, క్యాలెండర్లు అందజేశారు. తుంగా వెంట 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి కూడా ఉన్నారు.

నగిరిపల్లిలో జన సముద్రం

వేడుకలకు పోటెత్తిన నల్లారి అభిమానులు

విశాలాంధ్ర - పీలేరు : 2026 నూతన సంవత్సరం సందర్భంగా కలికిరి మండలం నగిరిపల్లి పట్టణం జనసంద్రంతో ఉప్పొంగింది. పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యాలయం వద్ద నిర్వహించిన నూతన సంవత్సరం వేడుకలు జన జాతరను తలపించాయి. ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైన అభిమానుల రాక సాయంత్రం వరకూ ఏమాత్రం తగ్గకుండా కొనసాగి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పీలేరు నుంచి నగిరిపల్లికి వేలాదిగా తరలివచ్చిన కూటమి శ్రేణులు పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ ఇంచార్జ్, ప్రముఖ నాయకుడు నారే సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు పట్టణం కోటపల్లి క్రాస్ నుంచి నగిరిపల్లి వరకు భారీ వాహన ర్యాలీ నిర్వహించారు. వేలాది వాహనాలతో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నల్లారి అభిమానులు తరలివెళ్లడంతో నగిరిపల్లి పట్టణం కిటకిటలాడింది.

తహశీల్దార్ కార్యాలయంలో

నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - పీలేరు : నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని పీలేరు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా డిటి ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య,పీలేరు రెవెన్యూ డివిజన్ సర్వేయర్స్ అధ్యక్షుడు రమేష్ బాబు, పీలేరు వీఆర్వోల సంఘం అధ్యక్షుడు హేమంత్ నాయక్ ఆధ్వర్యంలో సర్వేయర్లు,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ శివకుమార్ను దుశ్యాలువ కప్పి సన్మానించి ఆక్సిజన్ మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అందరికీ కేకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ వివిధ రకాల భూ సమస్యలపై రెవిన్యూ కార్యాలయానికి రైతులు ప్రజలను ఆఫీసులో చుట్టూ తిప్పుకోకుండా అర్జీలను ఎప్పటికప్పుడు సత్వరంగా పరిష్కార దిశగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి నూతన ఉత్సాహంతో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో శివశంకర్, పీలేరు గ్రామ పంచాయతీ ఈవో బ్రహ్మానందం రెడ్డిలను కలిసి దుష్యాలువలు కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్డిటి విజయ్ కుమార్ రెడ్డి, మండల సర్వేయర్ రెడ్డి శేఖర, ఏఎస్ఓ రెడ్డప్ప నాయుడు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ రేష్మ, సర్వేయర్లు బాలకృష్ణ, మహేష్, రవి, కిరణ్ కుమార్, అన్నపూర్ణ, అల్ఫియా, దేవి అమృత, వీఆర్వోలు సిద్ధు, సుధాకర, రెడ్డి శేఖర, ప్రసాద్ బాబు, సిద్దయ్య, అజయ్, ఇమ్రాన్, కళ్యాణి, కవిత, శ్రీనివాసులు, వెంకటేశ్వర, రమణయ్య టైపిస్ట్ అర్షద్ భాష,సిబ్బంది శిరీష, ఆలీ, బావాజి , విష్ణు వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు రత్నయ్య, రవి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ భూములను పరిశీలించిన కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం దండి కుప్పం సమీపంలో నిర్మిస్తున్నటువంటి విమానాశ్రయం భూముల వద్దకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు కడ పిడి వికాస్ మరమ్మత్, ఆర్డిఓ శ్రీనివాసరాజు సంబంధిత విమానాశ్రయ భూమిని పరిశీలించడం జరిగినది. విమానాశ్రయ నిర్మాణం కొరకు భూములు ఇచ్చేందుకు కొంతమంది రైతులు విముఖత వ్యక్తం చేసిన విషయం తెలిసినదే, ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దండి కుప్పంలో పర్యటించి సంబంధిత రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి విన్నపాన్ని రాతపూర్వకంగా నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

టాస్క్ ఫోర్స్‌లో నూతన సంవత్సర వేడుకలు

టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడుకి శుభాకాంక్షలు తెలిపిన టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్

విశాలాంధ్ర-తిరుపతి: ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ కి ఎఎస్పీ జె.కులశేఖర్, డీఎస్పీలు వీ.శ్రీనివాస రెడ్డి, ఎండీ షరీఫ్, ఏసీఎఫ్ శ్రీనివాస్ పుష్పగుచ్ఛాలతో ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత ఎస్పీ కేక్ కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ఎర్రచందనం పరిరక్షణలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్మగ్లర్లను అడవిలోకి ప్రవేశించకుండా నిరోధానికి చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు. ఆ తరువాత ఎస్పీ అధికారులతో కలసి టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడుని ఆయన కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నైనేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోనే డియంపురం పంచాయతీ దేరా కండిగ గ్రామంలో వెలసి ఉన్న నైనేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ఆనందుడు, బొబ్బిలి రెడ్డి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రానికి చెందిన మొగసాల కుటుంబీకులు మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్న సమయంలో మంత్రిగాబాధ్యతలు నిర్వహించిన రామచంద్రారెడ్డి ప్రజల సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజాభిమానం చూరగొన్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు.బుధవారం రాత్రి ఆయన నివాసానికి చేరుకున్న మొగసాల కుటుంబీకులు, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, డీసీసీబీ చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, జిల్లా ఎంపీపీ అధ్యక్షులు ఎం. రెడ్డప్పలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొంటూ, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

గురు దక్షిణామూర్తికి విశేష పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నూతన ఆంగ్ల సంవత్సరం ప్రారంభం, గురువారం కావడంతో శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆలయ ప్రాంగణంలో వెలసిన గురుదక్షిణామూర్తిస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యంలో స్వామి వారికి శాస్త్రోక్తంగా ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, విశేష హారతులు ఇచ్చారు. దక్షిణామూర్తిని దర్శించుకునేందుకు భక్తులు, పురప్రజలు భారీగా తరలివచ్చారు. స్వామి వారి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని అర్చకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం: డాక్టర్ బత్తైయ్య నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నూతన ఏడాది సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తైయ్య నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలని... ప్రజల సంక్షేమం కోసం తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. నూతన సంవత్సరంతో పాటు రాబోయే సంక్రాంతి పండుగ కూడా ప్రతి ఇంటా ఆరోగ్యం, ఐక్యత, ఆనందాన్ని నింపాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలం వెంకటాపురం కి చెందిన చిన్న వెంకటేశు కుమారుడు సోమశేఖర్ (21)రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగినది.ద్విచక్ర వాహనంలో తమ స్వగ్రామమైన వెంకటాపురం నుండి కుప్పం రైల్వే స్టేషన్ కు వెళుతుండగా మార్గం మధ్యంలో గుడిపల్లి మండలం గుడి కొత్తూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం గుద్దుకోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగినది.108 సహకారంతో ఆయనను పిఇఎస్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందడం జరిగిందని బంధువులు తెలియజేశారు. గుడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చని పల్లెలపై 'బెల్టు' పడగ

మామూళ్ల మత్తులో నాగలాపురం ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలోని పలు పచ్చటి పల్లెలపై బెల్టు పడగ విప్పుతోంది. దాదాపు ప్రతి గ్రామంలోనూ విచ్చలవిడిగా అనధికార బెల్ట్ షాపులు కొనసాగుతోంది. గత వైసిపి ప్రభుత్వం మద్యం షాపులను అప్పటి ప్రభుత్వ ఆధ్వర్యంలోని బేవరేజ్ సంస్థ నడిపింది. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని రద్దుచేసి మద్యం షాపులను రద్దుచేసి డ్రా లాటరీ పద్ధతిలో మద్యం షాపుల నిర్వహణ ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎక్కడా కూడా బెల్ట్ షాపులు కొనసాగితే బెల్టు తీస్తామంటూ స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే బెల్ట్ షాపులు యదేఛగా కొనసాగుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు బెల్ట్ తీయడంలో వెనుకంజ వేయడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. మండలంలోని ఇరుగుళం గ్రామంలో ఆరేడు బెల్ట్ షాపులు కొనసాగుతోంది. అక్కడ హైస్కూల్కి పక్కన రెండు మూడు బెల్ట్ షాపులు నడుస్తుండగా సచివాలయానికి సమీపంలోనూ, గుడికి సమీపంలో, దళితవాడలోను బెల్ట్ షాపుల జోరు కొనసాగుతోంది. పైగా ఇక్కడ పొద్దు పోయే సమయంలో బెల్ట్ షాపుల నుంచి మద్యం సీసాలను కొనుగోలు చేసి బహిరంగ ప్రదేశాల్లో తాగడం వల్ల తరచూ గొడవలు కూడా జరుగుతున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. దీంతోపాటు మల్లవారి పాలెం తూర్పు పంచాయతీ రామచంద్రాపురం లో కొనసాగుతున్న బెల్ట్ షాపుల్లో ఏకంగా తమిళనాడు మద్యం సీసాలు విక్రయాలు జరుగుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. తమిళనాడుకు సరిహద్దు ప్రాంతంలో రామచంద్రపురం ఉండటం వల్ల అక్కడ బెల్ట్ షాప్ నిర్వాహకులు తమిళనాడు మద్యం సీసాలను తెప్పించుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే అప్పయ్య పాలెం, కొల్లడం, గొల్లవారిపాలెం, రాజగోపాలపురం, పివిపురం ఎస్టి కాలనీ,కన్నవరం, మదనంబేడు, ఆంబాకం, సిరణంబుదురు, మధనంజేరి, దాసుకుప్పం వంటి ప్రాంతాల్లో బెల్ట్ షాపు విచ్చలవిడిగా కొనసాగుతున్నట్టు స్థానికులు పలువురు ఆరోపిస్తున్నారు.పైగా ప్రభుత్వం నుంచి డ్రా పద్ధతిలో లైసెన్సు తీసుకొని మద్యం షాపులు నడుపుతున్న వారే ఆయా బెల్ట్ షాపులకు మద్యాన్ని పంపిణీ చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.సాధారణంగా లైసెన్సు మద్యం షాపుల్లో క్వార్టర్ మద్యం సీసా వంద రూపాయలకు విక్రయిస్తుంటే బెల్ట్ షాపు నిర్వాహకులకు 120 రూపాయలు చొప్పున పంపిణీ చేస్తున్నారు.వీటిని బెల్ట్ షాపు నిర్వాహకులు 150 రూపాయలు చొప్పున మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరల కన్నా 50 రూపాయలు అధికంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మండలంలో మూడు పెగ్గులు ఆరు గ్లాసులు చందంగా మండలంలో బెల్ట్ షాపు జోరు అందుకుంది. బెల్టు షాపుల ముసుగులో పల్లెల్లో ఏరులై పారుతునడంతో ప్రశాంత వాతావరణంలో జీవనము కొనసాగిస్తున్న పలు కుటుంబాలపై ఈ బెల్టు పడగా విప్పుతోంది. తద్వారా పల్లెలో కూడా మద్యం అమ్మకాలు జోరుగా జరగడంతో ముఖ్యంగా యువత బానిసలు అవుతున్నట్టు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీంతోపాటు శ్రీసిటీ ప్రాంతంలో నడుస్తున్న పలు కర్మాగారాల్లో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న కార్మికులు కొందరు మద్యం సేవించడం వల్ల తరచూ ఘర్షణ వాతావరణం పల్లెల్లో నెలకొనే అవకాశాలు లేకపోలేదు. అయితే పలు గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్న సంబంధిత నాగలాపురం ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు ఉన్నాయి. అయితే మద్యం షాపుల నుంచి ఎక్సైజ్ అధికారులకు నెలసరి మామూళ్లు అందుతుండడం వల్లే బెల్ట్ షాపుల నిర్మూలనపై పట్టించుకోవడం లేదన్న ప్రచారం జరుగుతోంది. మరోపక్క శ్రీసిటీ పోలీసులు సైతం బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రతి ఊర్లోను రెండు మూడు బెల్ట్ షాపులు నడుస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడ కూడా బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హెచ్చరిక తూట్లు పొడిచే విధంగా సంబంధిత ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం విమర్శలకు దారి తీస్తోంది.పైగా బెల్ట్ షాపుల ద్వారా ఎక్కడికక్కడ మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ఇప్పటికైనా దీనిపై జిల్లా అధికార స్పందించి పచ్చటి పల్లెలపై పడగ విప్పుతున్న బెల్టు షాపులను బెల్టు తీయాలని స్థానికులు కోరుతున్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి పీవీ జ్యోతిర్మయి గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఎఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ సురేష్, ప్రోటోకాల్ జార్జి కోటేశ్వరరావు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి సుప్రభాత సేవలో పాల్గొన్న వారికి వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీలు) 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 32 నాన్‌టీచింగ్ పోస్టుల భర్తీకి జిల్లా స్థాయి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటన తెలిపారు. ఈ నియామకాలు తాత్కాలికంగా, అవుట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా టైప్ 3 కేజీబీవీల్లో 9, టైప్ 4 కేజీబీవీల్లో 23 పోస్టులు ఖాళీగా ఉండగా, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, వార్డెన్, పార్ట్‌టైం టీచర్, చౌకిదార్, కుక్ విభాగానికి సంబంధించిన పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులు కేవలం మహిళా అభ్యర్థులకు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. అర్హత గల మహిళా అభ్యర్థులు జనవరి 3 నుంచి 11 వరకు అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ), సమగ్ర శిక్ష కార్యాలయం, తిరుపతి జిల్లా వద్ద ఆఫ్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపిక వాక్‌ఇన్ ఇంటర్వ్యూల ద్వారా నిర్వహించనుండగా, తుది మెరిట్ జాబితాను జనవరి 28న విడుదల చేసి, ఎంపికైన వారు ఫిబ్రవరి 1న విధుల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

రేపటి నుంచి తిరుచానూరులో 'స్వచ్ఛరథం'

పొడి చెత్తకు నిత్యావసరాలు మార్పిడి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా తిరుపతి గ్రామీణ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటి నుంచి పొడి చెత్త సేకరణ కోసం స్వచ్ఛరథం కార్యక్రమాన్ని రేపటి నుంచి ప్రారంభించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీఓ, తిరుచానూరు ఇంచార్జి ఈఓ పిఎస్. మణి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్ద నుంచి ప్లాస్టిక్, ఇనుప, అల్యూమినియం, గాజు, పాత పుస్తకాలు, పేపర్లు, పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి పొడి చెత్తను సేకరించి, వాటికి తగిన విలువ గల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించనున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను వేరు చేసి అందించే అలవాటు ప్రజల్లో పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛరథం జనవరి 3 నుంచి 12 వరకు తిరుచానూరు, యోగిమల్లవరం, చైతన్యపురం, లక్ష్మీనగర్, దామినేడు గ్రామాల పరిధిలోని వివిధ కాలనీలు, వీధుల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పర్యటించి చెత్త సేకరణ చేపడుతుందని తెలిపారు. పొడి చెత్తకు బదులుగా కందిపప్పు, ఉద్దిపప్పు, శనగపప్పు, మసాలా దినుసులు, నూనె, బెల్లం, బిస్కెట్లు, సోపులు, షాంపూ ప్యాకెట్లు, నోట్‌బుక్స్, పెన్నులు వంటి నిత్యావసర వస్తువులను అందజేస్తారని తెలిపారు. తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛరథానికి సహకరించి గ్రామ పరిశుభ్రతకు తోడ్పడాలని డిప్యూటీ ఎంపీడీఓ, తిరుచానూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఈఓ పిఎస్ మణి విజ్ఞప్తి చేశారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకం

పదో తరగతి ఫలితాలపై దృష్టి సారించాలి: కేవీఎస్ కుమార్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమని.. పదో తరగతి ఫలితాలపై దృష్టి సారించాలని డీఈవో కేవీఎస్ కుమార్ సూచించారు. ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన డైరీ, క్యాలెండర్‌ను డీఈవో కేవీఎస్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల సాధనతో పాటు విద్యా వ్యవస్థ బలోపేతానికి ఎస్టీయూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు అమలు చేస్తున్న '100 డేస్ యాక్షన్ ప్లాన్' ను విజయవంతం చేయాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో జీఎఫ్ఎల్ఎస్ కార్యక్రమం ద్వారా విద్యా ప్రమాణాలు పెంచడంలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వి.సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యా నాణ్యత పెంపునకు తమ సంఘం ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యదర్శి కొండూరు రమేష్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మునికృష్ణం నాయుడు, దేవేంద్రుడు, రాష్ట్ర కౌన్సిలర్లు తాళ్ళూరు శ్రీనివాసులు నాయుడు, చిర్రి హరికృష్ణ, జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సీవీ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

పార్టీలకు అతీతంగా తరలివచ్చిన నాయకులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీటీఎఫ్ శ్రీకాళహస్తి శాఖ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎస్సీవీ నాయుడు ఆవిష్కరించారు. మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు నారాయణ యాదవ్, సర్పంచ్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీవీ నాయుడును, ఎస్సీవీ దిలీప్‌ను భారీ గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ... కొత్త ఏడాదిలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలకు చెందిన పలువురు కూటమి నాయకులు, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నూతన ఏడాది సందర్భంగా శ్రీకాళహస్తి క్షేత్రం ప్రముఖుల రాకతో సందడిగా మారింది. గురువారం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో టి.బాపిరెడ్డి, అధికారులు వారికి సాదర స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులు ఆలయంలో రాహు-కేతు పూజలు నిర్వహించి, అంతరాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు విద్యాసాగర్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రోటోకాల్ ఏఈవో మోహన్, స్థానిక కోర్టు జడ్జిలు శ్రీనివాస నాయక్, కృష?ప్రియ ఆమెకు స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ మర్యాదల ప్రకారం తీర్థప్రసాదాలు అందజేశారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుటుంబ సమేతంగా విచ్చేసి శివయ్యను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో ఆలయ అధికారులు, పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రహదారి భద్రతానియమాలను వాహనదారులు ప్రతి ఒక్కరూ పాటించాలని మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్‌నాయుడు అన్నారు. శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ కార్యాలయంలో గురువారం రహదారి భద్రత మాసోత్సవాలు 2026ను మోటార్ వాహన తనిఖీ అధికారి బి దామోదర నాయుడు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మాసోత్సవాలు జనవరి 1 నుండి జనవరి 31 వరకు జరుగుతుందన్నారు. ముఖ్యంగా రహదారి భద్రత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం, రహదారి ప్రమాదాలను తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమము 'శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన' అనే నేపథ్యంతో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. 2024వ సంవత్సరంతో పోలిస్తే 2025 లో ప్రమాదాలు శ్రీకాళహస్తి పరిధిలో పెరిగాయని తెలిపారు. ఇందుకు ముఖ్య కారణం మనకు గత సంవత్సరం నుండి ఆరు వరు సల రహదారి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ రహదారిలో శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు అలాగే సమీప గ్రామస్తులు ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ముఖ్యంగా హైవేపై వెళ్ళినప్పుడు ద్విచక్ర వాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అలాగే కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలి. మన వద్ద జరిగిన ప్రమాదాల్లో సుమారు 40 శాతం కేవలం ద్విచక్ర వాహనాల వల్ల జరిగాయి వీరిలో హెల్మెట్ ధరించి ఉంటే చాలా వరకు మరణాలు నివారించగలిగే అవకాశం ఉండేది. వాహనదారులందరూ తప్పనిసరిగా రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ ఈ సంవత్సరం ప్రమాద రహితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.